एक आर्य अपने आप को ईश्वर का पुत्र मानते हुए जीवन में साधारण जनों की तरह संघर्ष करते हुए उदास, निराश, हताश नहीं होता । अपितु ईश्वरीय व्यवस्था को समझने का यत्न करता है । जैसे कि कृषि में बिना परिश्रम संघर्ष, स्पर्धा के इसके फल प्राप्त नहीं होते । जो व्यक्ति जितनी सूझ-बूझ से आशापूर्वक कृषिकार्य करता है । वह ही उस में सफल, सुखी, उत्साहित होता है । कृषि जैसी ही जीवन की स्थिति है, अतः शास्त्र स्थान-स्थान पर जीवन, शरीर की कृषि से समता दर्शाते हैं ।

परम पिता परमात्मा किसीके पूर्वजन्म को कर्मों के अनुसार उस के वह-वह शरीर देता है । संसार और शरीर दोनों ही प्यारे प्रभु की देन, वरदान, रचनायें हैं । कुछ इनको झंझट, जी का जंजाल, माया, धोखा, दुखों का घर मानते हैं । दयालु प्रभु की न्याय युक्त यह दया, देन, रचना दुखों का घर, धोखा आदि कैसे कहीं जा सकती है ? यहाँ विचारने वाली सबसे पहली बात यही है, कि जव ईश्वर सर्वज्ञ और हमारा परमपिता है, तो वह अपनी कोई रचना अपनों के लिए ही दुखों का घर, धोखा आदि रूप मेंकैसे कर सकता है ? जबकि एक साधारण से साधारण संसारी पिता अपनों के लिए कोई भी चीज दुखपूर्ण नहीं बनाता ।

जबकि हमारे शास्त्र मानव शरीर को विशेष रूप से **'धर्मार्थकाममोक्षाणामारोग्यं मूलमुत्तमम्' (चरक सूत्र.-१,१५)** कहते हैं अर्थात् यह मानवतन धर्म, अर्थ, काम और मोक्ष तथा आधिदैविक आधिभौतिक-आध्यात्मिक दुखों, तीनों तापों से छुटकारा दिलवाने में सहयोगी बताते हैं । जिसका स्पष्ट अभिप्राय है कि संसारी सुख और पारमार्थिक आनन्द शरीर द्वारा ही प्राप्त होता है । तभी तो कहा है- **शरीरमाद्यं खलु धर्मसाधनम्-(कुमारसम्भव-५, ३३)** इसी महत्तवपूर्ण रहस्य को सामने रखकर चरक महर्षि ने कहा है-

**सर्वमन्यत्परित्यज्य शरीरमनुपालयेत् ।**
**तदभावे हि भावानाम् सर्वाभावः शरीरिणाम् ॥** चरक निदान. ६, ७

अर्थात सर्वतः प्रथम ध्यान देने योग्य बात बताते हुए कहा है, कि अन्य सब कार्यों, बातों को पीछे रख कर पहले शरीर की संभाल करे । क्योंकि इसके अस्वस्थ, बीमार होने पर अन्य सब होते हुए भी न

हुए जैसा हो जाता है । इसीलिए हम अपने जीवन में पग-पग पर देखते हैं, कि सारी सिद्धियाँ, सफलतायें शरीर द्वारा होने वाले परिश्रम पर निर्भर हैं ।

यह जीवन तथा जगत प्रभु की अद्‌भुत रचना है । अतः ये मिथ्या, माया नहीं हो सकतीं । यह तो एक अनोखा अवसर है, जिससे हम प्रत्येक प्रकार की प्रगति कर सकते हैं । जैसे कि भारतीय मूल के अमर्त्यसेन ने अर्थशास्त्र में विशेष कार्य कर के नोबैल पुरस्कार लेकर इस अध्ययन-शोध के अवसर का कैसा अच्छा लाभ उठाया । ऐसे ही हम अपने चारों ओर देखते हैं, कि अनके क्षेत्रों में सेकड़ों ने उन-उन प्राप्त अवसरों का लाभ उठा कर केवल अपना नाम, यश ही उज्ज्वल नहीं किया, अपितु धन, प्रतिष्ठा भी प्राप्त की । ओलम्पिक खेलों में हजारों भाग लेते हैं । जो कि अपने-अपने देश की दृष्टि से योग्यतम होते हैं । इस अवसर को प्राप्त करने वालों में से दो सौ के लगभग ही पुरस्कार प्राप्त करते हैं । इनमें से कुछ तो तीन-चार या इससे अधिक स्वर्णपदक प्राप्त करते हैं । २००४ में और उसके बाद भारतीयों में से केवल राज्यवर्धन राठौर ने ही तथा रजत पदक अनेक खेलों में प्राप्त करके भारतीय स्तर पर नाम, धन ही प्राप्त नहीं किया, अपितु भारत देश के गौरव को भी बढ़ाया । यह सब तभी सिद्ध होता है, जब कोई खेल भावना के साथ आशा, उत्साहपूर्वक अवसर का लाभ उठाने की तीव्र तड़प से भरा होता है ।

मेरा आप का जीवन इसका साक्षी है, कि हमारे माता-पिता ने अपने सम्बन्धों, कर्तव्यों को निभाकर यह जीवन रूपी अवसर हमें दिया है । ऐसे ही हमारा जिससे जो सम्बन्ध है, उसके अनुरूप सम्बन्ध को निभाते हुए अपने जीवन को सफल बनायें । तभी तो वेद यत्र-तत्र रिश्तों का उदाहरण देकर बात को समझाता है ।

हाँ, यह ध्यान देने योग्य बात है, कि लक्ष्य पर पहुँचने के लिए सही राह पर चलना आवश्यक होता है, भटकना नहीं । अतः आइए ! जीवन सफलता के सही राह । (सुपथा य. ४०,१६) को पहचानें और अपनायें । वह मार्ग है-

१) इस जगत के स्वामी ने हमारे भले के लिए ही ये सारे भौतिक पदार्थ दिए हैं । अतः उसके प्रति कृतज्ञता प्रकट करने के लिए और आत्मिक बल प्राप्त करने के लिए उसकी उपासना, भक्ति करें । वह ईश्वर ही सर्वव्यापक, सर्वज्ञ, सर्वशक्तिमान आदि गुणयुक्त है । जिस-जिस में ऐसे गुण नहीं हैं, ऐसे को प्रभु के स्थान पर अपना आराध्य न बनायें ।

२) ऐसे गुणनिधान ईश्वर की आज्ञाओं का पालन ही धर्म, भक्ति, आस्तिकता है । तभी तो हमारे शास्त्र कहते हैं, कि ईश्वर के ज्ञानमय वेद ही उसकी आज्ञायें हैं । अतः यह-वह ही धर्म है । तभी तो **'तद्वचनादाम्नायस्य प्रामाण्यम् ।(वैशेषिक १,१,३), चोदनालक्षणोऽर्थो धर्मः (मीमांसा १,१,२)** सदृश वचन प्रचलित हुए हैं । यह ध्यान रहे- आचरण की चीज है, कीर्तन, प्रदर्शन की ही नहीं । और तभी तो कहा है- **'आचारः परमो धर्मः (मनु. १,१०८) ।**

# साहित्य तथा इतिहास प्रदूषण-चिन्ता का विषय

-भावेश मेरजा

पण्डित लेखराम जी आर्यपथिक ने लिखा है कि 'रसाला एक आर्य' (महर्षि दयानन्द का एक अलभ्य शास्त्रार्थ ?) के कर्ता लाला साईदास थे !

'कुलियात आर्य मुसाफिर' ग्रन्थ में 'सदाकते इलहाम - ईश्वरीय ज्ञान की सत्यता' प्रकरण अन्तर्गत पण्डित लेखराम जी ने लिखा है -

*''अतः यदि एक 'एक आर्य रिसाला' पंडिता कलकत्ता का उत्तर जो हमारे बुजुर्ग भाई लाला साईदास जी प्रधान आर्य समाज लाहौर की चमत्कारणी लेखनी से निकला है- आप अध्ययन करें, तो इस मेरे लेख का खुला प्रमाण पर्याप्त मानेंगे । जिसका उत्तर आज तक पंडित महोदय न दे सके और संसार मासी जी का घर तो था नहीं हमारे जैसा जिगर पहिले कोई उत्पन्न तो कर ले ।''*

ध्यातव्य है कि प्राध्यापक राजेन्द्र जिज्ञासु ने उपर्युक्त 'एक आर्य रिसाला' ('रसाला एक आर्य') उर्दू ग्रन्थ का हिन्दी अनुवाद 'महर्षि दयानन्द का एक अलभ्य शास्त्रार्थ' नाम से कर, उसे प्रकाशित किया है, और वे निरन्तर ऐसा प्रतिपादन करने का प्रयास कर रहे हैं कि २२ जनवरी, १८८१ को कलकत्ता विश्वविद्यालय के सीनेट हाल में आयोजित 'आर्य सन्मार्ग सन्दर्शिनी सभा' में सम्मिलित पौराणिक विद्वानों द्वारा किये गये प्रश्नों का जो उत्तर इस 'रसाला एक आर्य' पुस्तक में उपलब्ध है, वह स्वामी दयानन्द द्वारा अन्य से लिखवाया गया है और लाला साईदास में ऐसी योग्यता नहीं थी कि वे ऐसा उत्तर लिख सके ।

प्रा. राजेन्द्र जिज्ञासु के ऐसे प्रयासों का दुष्परिणाम यह आया कि स्वामी दयानन्द की उत्तराधिकारिणी 'परोपकारिणी सभा' अजमेर ने २०१२ ई. में प्रकाशित 'दयानन्द ग्रन्थमाला' के तृतीय संस्करण के तृतीय भाग में इसे कलकत्ता-शास्त्रार्थ के नाम से स्वामी दयानन्द के शास्त्रार्थ के रूप में सम्मिलित कर प्रकाशित कर दिया । ऐसा साहित्य प्रदूषण नहीं होना चाहिए था, परन्तु हुआ । परन्तु 'कुलियात आर्य मुसाफिर' के उपर्युक्त उद्धरण से यह स्पष्ट होता है कि पंडित लेखराम जी की दृष्टि में भी 'रसाला एक आर्य' ('एक आर्य रिसाला') लाला साईदास की ही रचना है ।

पंडित लेखराम जी के इस प्रमाण को ध्यान में लेकर अब तो उठाग्रह छोड़कर सत्य को स्वीकार करना चाहिए और स्वामी दयानन्द ने जो लिखा-लिखवाया नहीं है, उसे उनके नाम से जोड़ने से पृथक् रहना चाहिए ।

# మాతృ గౌరవము

-పి.వి. రమణారెడ్డి

మాతృశబ్దమునకు అర్థము. మాన్ - పూజాయాం అను "ధాతువు నుండి మాతృ శబ్దము నిష్పన్నమగుతుంది". "మాన్యతే పూజ్యతే యా సామాతా" అనగా పూజింప బడునది, గౌరవింపబడునది తల్లి. "మాజ్- మానే శబ్దేచ" అను ధాతువు నుండియు మాతృశబ్దం ఏర్పడుతుంది. "యా మిమీతే మానయతి వా సర్వాన్ పుత్రాన్ సా మాతా" అనగా, సంపూర్ణదయగలిగిన జనని తన సంతానమునకు సుఖమును, ఉన్నతిని కోరుతుంది. అందువలన ఆమెకు 'మాత' అని పేరు. మాతృ శబ్దము యొక్క ప్రథమా విభక్తి ఏకవచనం 'మాతా' ద్వివచనం 'మాతరౌ', బహువచనం 'మాతరః'.

**మాతా నిర్మాతా భవతి**

బిడ్డలను పాలించి, పోషించి యోగ్యుల నుగా నిర్మాణం చేయుట వలన ఆమెకు 'మాత' అని పేరు. తల్లి హస్తము పరమేశ్వరుని హస్తమే. తాననుకున్నట్లుగా తల్లి పిల్లలను పెంచి తీర్చి దిద్దుతుంది.

**మాతృమహిమ మరియు గౌరవము**

వేదములు, మనుస్మృతి, వాల్మీకి రామాయ ణము, మహాభరతము మొదలగు గ్రంథములు మాతృమహిమను ఎంతగానో కొనియాడినవి. ముక్త కంఠంతో ప్రశంసించి నవి.

**ఉపాధ్యాయాన్దశాచార్యః ఆచార్యాణాం శతం పితా !**

**సహస్రం తు పితౄన్మాతా గౌరవేణా తరిచ్యతే ॥** మను మహర్షి *2-145*

పదిమంది ఉపాధ్యాయులకంటే ఒక్క ఆచార్యుడు, వందమంది ఆచార్యులకంటే ఒక్క తండ్రి, వేయి తండ్రులకంటే ఒక తల్లి అధిక గౌరవనీయురాలు.

మర్యాదా పురుషోత్తముడగు శ్రీరామ చంద్రుడు, రావణుని సంహరించి, స్వర్ణలంకను జయించినప్పుడు, లంకానగర సౌందర్యమును, వైభవశ్రీని చూచి ముగ్ధుడైన లక్ష్మణుడు రామునిట్లు ప్రార్థించాడు. "అన్నా ! మనం ఇచ్చటనే ఉండిపోదాము. ఇప్పుడు అయోధ్యానగరమునకు పోవలసిన పని ఏమి ? లాభమేమి ?" అప్పుడు శ్రీరామ చంద్రుడు తమ్ముని చూచి ప్రేమగా పలికిన పలుకులు

**"అపి స్వర్ణమయీ లంకా న మే లక్ష్మణ రోచతే ।**
**జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ ॥**

ఓ లక్ష్మణా ! నాకు ఈ బంగారు లంక ఏమాత్రము యిష్టం లేదు. జన్మనిచ్చిన తల్లి, జన్మనిచ్చిన దేశము స్వర్గముకంటే మిన్న. ఇది ప్రజలనుకొనే మాట.

చూడండి ! శ్రీరామచంద్రునకు జనని అన్నా, జన్మభూమి అన్నా ఎంతటి అగాధ శ్రద్ధ ఉన్నదో.

నేపాల్ మహారాజు గారు తన దేశమున కరెన్సీ నోట్ల మీద ఒక రూపాయి నుండి 100 రూపాయల నోట్ల వరకు అజ్ఞత కవి యొక్క ఈ "జనీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అన్న అమర వాక్యములను ముద్రింపించారు. నేపాల్ ప్రజలలో ఆర్య సంస్కృతి ప్రభావము అధికంగా ఉన్నది.

మహాభారతంలో వన పర్వమునందుగల 'యక్ష యుధిష్ఠిర సంవాదము' న మాతృ మహిమ కొనియాడబడినది.

యక్ష ఉవాచ : యక్షుని ప్రశ్న.

**"కాస్విద్ గురుతరా భూమేః కిం స్విరుచ్చతరం చ ఖాత్**

**కింస్వి చ్ఛీఘ్రతరం వాయోః కిం స్విద్ బహుతరం తృణాత్ ॥**

భావార్థము : భూమి కంటే భారీ ఐనదేది? ఆకాశంకంటెను ఎత్తైనదేది ? వాయువు కంటే శీఘ్రంగా వెళ్ళునదేది ? గడ్డిపోచలకంటె అసంఖ్యము (విస్తృతం) అనంతమైన దేది ?

యుధిష్ఠిర ఉవాచ : (యుధిష్ఠిరుని జవాబు)

**"మాతా గురులతరా భూమేః పితా చోచ్చతరం చ ఖాత్ ।**

**మనః శీఘ్రతరం వాతాచ్చిన్తా బహుతరీ తృణాత్ ॥**

భావార్థము : మాతృమూర్తి పృథ్వికంటె భారీ అయినది. పితృమూర్తి ఆకాశముకంటే ఎత్తైనవాడు. మనస్సు వాయువు కంటే అధిక తీవ్రగామి, చిన్త (దిగులు) గడ్డిపోచలకంటె, అధికము, అసంఖ్యము, అనంతము గూడ.

**"నాస్తి మాతృసమో గురుః"** *భారతం అను 105-15*

తల్లితో సమానమైన గురువు ఎవరూ లేరు. మనుధర్మ శాస్త్రమందు (2-226) పృథ్వి స్వరూపమే తల్లి అని వర్ణించ బడినది.

**"ఆచార్యో బ్రహ్మణోమూర్తిః పితా మూర్తిః ప్రజాపతేః ।**

**మాతా వృధివ్యా మూర్తిస్తు భ్రాతా స్వోమూర్తిరాత్మనః ॥**

అర్థము : వేదజ్ఞానప్రదానం వలన ఆచార్యుడు బ్రహ్మమూర్తి. పాలించి పోషించి నందున తండ్రి ప్రజాపతిమూర్తి. పాలించుట మరియు సహనశీలత వలన తల్లి పృథ్విమూర్తి. జ్యేష్ఠ సోదరుడు సహాయపడుట వలన నీ ఆత్మ స్వరూపమే.

***బిడ్డల విషయంలో తల్లి కర్తవ్యము-మరియు ఉపదేశము***

మహర్షి దయానందులవారు సత్యార్థ ప్రకాశమనే గ్రంథములో రెండవ సముల్లా సములో ఈలా వ్రాస్తున్నారు.

**"మాతృమాన్ పితృమాన్ ఆచార్యవాన్ పురుషో వేద !** *శతపథ బ్రాహ్మణము*

మనకు ముగ్గురు ఉత్తమ శిక్షణగురుపు వారున్నారు. ఒకరు తల్లి, రెండవవారు తండ్రి, మూడవవారు గురువు లేక ఆచార్యుడు. ముగ్గురు లభించినచో మను ష్యుడు జ్ఞానవంతుడగుతాడు. అట్టి జ్ఞానులున్న కులము, వంశము ధన్యమైనది. విద్వాం సులు, ధార్మికులైన తల్లిదండ్రులు కల బిడ్డలు అదృష్టవంతులు, సౌభాగ్యవంతులు. తల్లి నుండ బిడ్డలకు లభించే ఉపదేశము, ఉప కారం మరెవరివలన లభించదు. తల్లి చూపే ప్రేమ, మమకారం, హితకామన మరెవరు చూపగలరు ? అందువలననే తల్లి కలవాడు (మాతృమాన్ పురుషః)గా పురుషు డుండాలని పెద్దల కోరిక.

**"ప్రశస్తా ధార్మికీ విదుషీ మాతా విద్యతే యస్య సమాతృమాన్"**

పుట్టినప్పటి నుండి పూర్ణవిద్వాంసులగు వరకు సుశీలమును బోధించు తల్లి ఎంతో ధన్యురాలు.

***ఐదు సంవత్సరముల వరకు తల్లి ద్వారా శిక్షణ***

*(చదువు)*

సంతానమునకు సభ్యత కలగాలన్నా, శరీరంతో ఏ చెడు పనులు చేయకుండా ఉండాలన్నా, మొదట ఐదు సంవత్సరముల వరకు తల్లి ఆధీనంలో పిల్లలు తర్ఫీదు కావాలి. మాటలు వచ్చేటప్పుడు పిల్లవాని నాలుక స్పష్టంగా మాట్లాడునట్లు నేర్పాలి. ప్రతి వర్ణము (అక్షరము) నకు ఉచ్చారణ స్థానమేదో తెలియచేయాలి. "ఏ వర్ణమునకు ఓష్ఠములు ఉచ్చారణ స్థానమో రెండు పెదవులను కలిపి ఉచ్చరించవలెనని హ్రస్వము-దీర్ఘము-ప్లుతమును ఎలా పలుకాలో తెలుపాలి. మధురము, గంభీరము, సుందరమైన స్వరంతో అక్షరములను, మాత్రలను, పదములను, వాక్యములను కలిపిగాని, వేరు వేరుగా గాని, భిన్న భిన్నముగా వినబడునట్లు పలకడం నేర్పాలి.

కొంచెం కొంచెంగా మాటలు రావడం అర్థం చేసికోవడం కలిగినప్పుడు చన్న వాళ్ళతో, పెద్దవాళ్ళతో, తండ్రితో, తల్లితో, అధికారులతో, విద్వాంసులు మొదలైనవారితో ఎలా సంభాషించవలో నేర్పాలి. వారి వద్ద ఎలా కూర్చోవాలనే విషయమునున్నూ చూపించాలి. దీనివలన పెద్దల వద్ద అనుచిత వ్యవహారం చేసే ప్రమాదం రాదు. అన్ని చోట్లను ప్రతిష్ఠ కలుగునట్లుగా ఉండాలి. బిడ్డలు జితేంద్రియులుగాను, విద్యా ప్రియులుగాను, సత్సంగ మునందు అభిలాష కలుగునట్లు తల్లి ప్రయత్నించాలి.

వ్యర్థచేష్టలు, నిష్కారణంగా రోదనం, వెకిలినవ్వులు, పోట్లాటలు, హర్షశోకములు, ఏ వస్తువునందైనను లోభత్వము ఈర్ష్యా ద్వేషాదులు-వీటికి లోనుగాకుండా సంతాన ముండాలి. ఉపస్థేంద్రియ స్పర్శగాని, మూర్ద నంగాని చేయరాదు. దానివలన వీర్యము క్షీణించి నపుసకులు కాగల ప్రమాదమ్మున్నది. చేతికి దుర్గంధమున్నూ కలుగుతుంది. అందుచే వాటిని స్పర్శించ రాదు. సదా సత్యభాషణము, శౌర్యము, ధైర్యము, ప్రసన్న వదనము మొదలగు సద్గుణములు పిల్లలకబ్బు నట్టు తల్లి యథాశక్తి ప్రయత్నించుచుండాలి.

అతి తాలసవలన సంతానమునకు హాని, తాడనం మీద లాభము కలుగుతుంది. చదివించడంలో ఎప్పుడూ లాలించకుండా అదిరించి, బెదిరించి, క్రమశిక్షణలో పెరిగిన బిడ్డలే విద్వాంసులు, సభ్యులు, సుశిక్షితులైనారు. ఇందుకు వ్యాకరణ మహాభాష్యవే ప్రమాణము.

**"సామృతైః పాణిభిర్ఘ్నన్తి గురవో న విషోక్షితైః ।**
**లాలనాశ్రయిణో దోషాస్తాడనాశ్రయిణో గుణాః ॥**

అర్థము : ఏ తల్లిదండ్రులు తమ బిడ్డలను గాని ఆచార్యులు తమ శిష్యులను గాని తాడన చేయుదురో (తాడనం-కొట్టుట అంటే సరియైన క్రమశిక్షణలో పెట్టుట) ఆ తల్లి దండ్రులు గాని, ఆ ఆచార్యులు గాని తమ బిడ్డలకు, శిష్యులకు తమ చేతులతో అమృతం త్రాగించిన వారగుతారు. ఇందుకు వ్యతిరేకంగా లాలించే తల్లిదండ్రులు, గురువులు తమ బిడ్డలకు, శిష్యులకు విషం త్రాగించే వారగుతారు. గారాబం వలన పిల్లలందుగాని, శిష్యులందు గాని దోషాలధికమై ప్రాప్తిస్తాయి. అందువలన తల్లిదండ్రులుగాని, గురువులు గాని శిక్షిస్తే ప్రసన్నులై పిల్లలు బాగుండాలి. వారు గారాబం చేస్తే చెడిపోదురను భయంతో అప్రసన్నంగా ఉండాలి. అయితే తల్లిదండ్రులుగాని, గురువులుగాని ఈర్ష్యాద్వేషాలతో కొట్టరాదు, తిట్టరాదు. పైకి భయం పెట్టినను, హృదయములందు కృపాదృష్టితో ప్రవర్తించాలి.

మహభాష్యకారుడు చెప్పిన ఈ సలహాను చాణక్యుడు తన నీతిశాస్త్రమందున్న 12వ శ్లోకం ద్వారా సమర్థిస్తున్నాడు.

**"లాలనాద్ బహవో దోషాస్తాడనాద్ బహవో గుణాః ।**
**తస్మాత్పుత్రంచ శిష్యంచ తాడయేన్నతు లాలయేత్ ॥**

అర్థము : లాలించి గారాబ్ చేస్తే పిల్లలకు అనేకమైన అవగునాలొస్తాయి. దండించి, క్రమశిక్షణలో పెట్టినప్పుడు వారికి అనేక సద్గుణాలొస్తాయి. అందువలన లాలించరాదు. అబ్బాయిలనుగాని, అమ్మాయిలనుగాని దండించాలే గాని లాలించరాదు.

వాల్మీకి రామాయణంలో సుమిత్ర పుత్రుడైన లక్ష్మణునకు ఆదర్శవ్యవహార కౌశల్యమును ఉపదేశించి భారతీయ సాంస్కృతిక పునాదులను దృఢపరచింది. రామవనగమన సమయంలో ఆమె లక్ష్మణునితో అన్న మాటలు.

**"రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్ ।**
**అయోధ్యామటవీం విద్ధి గచ్ఛ తాత యథాసుఖమ్ ॥**

ఓ బిడ్డా ! (అరణ్యములో నీకు తల్లి-తండ్రి అయోధ్యానగరం జ్ఞాపకం వస్తే) శ్రీరామచంద్రునే నీ తండ్రి దశరథుడని భావించు. సీతాదేవిని నాతో సమానంగా తల్లిగా భావించు అడవనే అయోధ్యానగర ముగా తలంచు నాయనా ! సుఖంగా వనానికి బయలుదేరు.

వాల్మీకి రామాయణంలో చెప్పబడిన ఈ సుందరోపదేశము వ్యవహార కౌశల్యమునకు అనుకరణీయమైన ఉదాహరణ. పెద్దన్నను తండ్రిగా, వదినను తల్లిగా తలవాలి. కాని నేడది అశ్లీలమునకు-వికారమునకు దారి తీస్తున్నది. సంత తులసీదాసు తన రామాయణంలో ఇదే మాటంటాడు.

**"తాత తుమ్హారీ వైదేహీ ! పితా రాము సబభాంతి సనేహీ ?** వైదికాదర్శము-మాతృకామన
**"మమ పుత్రాః శత్రుహణోऽథో మే దుహితా విరాట్**
**ఉతాహమస్మి సంజయా పత్యౌ మే శ్లోక ఉత్తమః ॥** ఋ-10-159-3

అర్థము : నా పుత్రులు శత్రువుల తాటలు తీసేవారు కావాలి. నా పుత్రికలు అద్వితీయ తేజస్వినులుగా ఉండాలి. సుదూర దేశము నందు మా పిల్లలకు వవాహం జరగాలి. సర్వగుణములు కలిగి ఉండాలి. నేనున్నూ విజయధ్వజాన్ని ఎగరవేయాలి. నా భర్త ఉత్తమ కీర్తిని సంపాదించాలి.

వైదిక నారి అబలకాదు. వీర ప్రసవిని, ఓజస్విని నావైపుకు దృష్టిని సారించినవాడు పరాజితుడై నశించిపోతాడు.

మా పుత్రులు ఆచార్య ద్రోణుని మాటల్లో దండోరావేసి నిర్భయంగా చెప్పగలగాలి.

**"అగ్రతశ్చతురో వేదాః పృష్ఠతః సశరం ధనుః ।**
**ఇదం బ్రాహ్మ మిదం క్షాత్రం శాపదపి శరాదపి ॥**

అర్థము : నాముందు నాలుగు వేదాలున్నవి. నా వెనుక ధనుర్బాణము లున్నవి. ముందున్నది బ్రాహ్మశక్తి. వెనకున్నది క్షాత్రశక్తి. శపించగాని లేక శరీరప్రయోగము

చేసి గాని లేక రెండింట ద్వారా కాని శత్రువుల మానమర్దనం చేయగలను.

**"కిం తేన జాతు జాతేన మాతుర్యౌవనహారిణా ।**
**ఆరోహతి న యః స్వస్య వంశస్యాగ్రే ధ్వజో యథా ॥**
*పంచతన్త్రం 1-27*

అర్థము : తన వంశంలో ధ్వజాగ్రభాగ్ వలె రెపరెపలాడని పుత్రుడు జన్మించి ఏమి ప్రయోజనం ? తల్లి యౌవనమును హరించ డమే అతని పని. హిందిలో ఒక కవి అన్నట్లు

**"జననీ జనే తో భక్త జనే యా దాతా యా శూర ।**
**నాతో జననీ జాంఝు రహే కాహే గవావె నూర్ ॥**

అర్థము : తల్లులు కనే పుత్రులు జ్ఞానవంతులుగానో, పరాక్రమవంతులుగానో, వ్యాపారదక్షులుగానో, ధర్మైక పరాయణులు గానో ఉండాలి. అలాంటి బిడ్డలను కనలేనప్పు డు జీవతమును వ్యర్థం చేసుకొనే దానికంటె వంధ్యగా ఉండుటేమేలు. వీరపుత్రులను కన్నచో దేశమునకు కల్యాణము కలుగుతుంది.

**సంతతి నిర్మాణంలో - మాతృసంస్కారము**

తల్లులు చేయలేనిదేమున్నది ? మాతృ మూర్తులు నిర్మాతలేగాక ప్రపంచ స్వరూపాన్నే మార్చివేయగలరు. తల్లి ఒక మూస, అందులో బిడ్డలు తయారగుతారు అనుకుంటే అమ్మలు వీరపుత్రులను తయారు చేయగలరు.

**"మాతా కే బనాయే పుత్ర కాయర ఔర కపూత హెూత**
**మాతాకే బనాయె పుత్ర వీర బనజాతే హైం"**
ఎవరో అన్న మాటలు

అర్థము : తల్లి గర్భంలో నున్న బిడ్డకు- తల్లిమస్తిష్కమందుండే ఆలోచనలే బిడ్డకు సంక్రమిస్తాయి. ఆమెకు పిరికిపోతు ఆలోచన లుంటే సంతతియు అలానేకాగలదు. వీరధీర స్వభావముంటే సంతానమున్న వీరులుగా కాగలరు. ఇందుకు ప్రాచీన కాలమందున్న చారిత్రక ప్రమాణం చూడగలము.

1) అభిమన్యుడు సుభద్రాదేవి గర్భమందుండగా అర్జునుడు ఆమెకు చక్రవ్యూహము భేదించు విషయం తెలియజే యుచుండేవాడు. దీని ఫలితంగా అభిమ న్యుడు చక్రవ్యూహమును భేదించుకుంటూ లోపలికి ప్రవేశించాడు. ఆ వీరుడు అనేక యోద్ధలకు మృత్యుముఖం చూపించాడు. అయితే అర్జునుడు చక్రవ్యూహం నుండి బయటికి వచ్చే విషయం సుభద్రకు చెప్ప లేదని అంటారు. అందుచేత వీరాభిమన్యుడు వ్యూహము నుండి బయటికి రాలేకపోయాడు. చివరకు ఏడ్గురు మహారథులందరు కలిసి ఒక్కసారిగా వచ్చి అభిమన్యుని వధించారు. ఈ విషయం వ్రాసిన వారి అభిప్రాయమేమి? గర్భమందున్న బిడ్డల మీద తల్లుల ఆలోచనా ప్రభావం, తల్లుల సంస్కారం ప్రబలంగా ఉంటుదని తెల్పడమే.

2) అష్టావక్రుడు ఋషి. ఎనిమిది సంవత్సరముల వయస్సులోనే ఆయన వేదములను, వేదాంతములను (ఉపని షత్తులు) నేర్చుకోగలిగాడు. కారణం ఏమి ? ఆయన తల్లి గర్భంలో ఉన్నప్పుడు ఆమె ప్రతిదినం వేదాధ్యయనం చేయుచుండెడిది.

3) దుష్యంత మహారాజు పుత్రుడైన భరతుని నిర్మాణమున్ను తల్లియైన శకుంతల గర్భమందే జరిగినది. భరతునకు వయస్సు ఆరు సంవత్సరాలే. ఆ వయస్సులో ఆ బాలకుడు సింహపు పిల్లలతో ఆడుకొనేవాడు. గర్జిస్తూ ఆ పసిబిడ్డ అనేవాడు గదా.

**"జృంభస్వ రే సింహశాబక ।**
**జృంభస్వ దన్తాన తే గణయిష్యామి"**
*శాకుంతలము 7వ అంకము*

ఓ సింహం పిల్లా నీ ముఖం తెరువు నేను నీ పండ్లను లెక్కిస్తా.

4) వీరక్షత్రి యాంగనలు తమ పుత్రులను ఎలా తయారుచేయుదురో వినండి.

"ఆకాశమంతా భయంకరంగా మేఘాలు కమ్ముకున్నవి. గర్జిస్తున్నవి. మెరుపులు మెరుస్తున్నవి. ఈ గర్జనలకు నా గర్భమందున్న బిడ్డడు ఉలిక్కిపడునేమో, అందువలన మేఘాలను సంబోధిస్తూ తల్లులన్నమాటలు.

తల్లి-ఓ మేఘమా ! గర్జించవద్దు

మేఘం - ఎందుకు ?

తల్లి - నా గర్భంలో బిడ్డడున్నాడు. నీ గర్జనలను విని ఏదో సింహం గర్జిస్తున్నదని వాడు దానితో పోట్లాడుటకు గంతులేస్తాడు. దాని వలన నాకు కష్టంగా ఉంటుంది.

5) ప్రాచీన చరిత్రలో చెప్పుకోదగ్గ ఉదాహ రణ ఏదైనా ఉన్నదంటే అది మాతృమూర్తి మదాలసాదేవి. ఆమెకు ముగ్గురు పుత్రులు కలిగారు. వారి పేర్లు-విక్రాంతుడు, సుబాహువు, అరిదమనుడు తల్లి లాలిపాట పాడుతూ అంటుంది.

**"శుద్ధోఽసి బుద్ధోఽసి నిరంజనోఽసి సంసారమాయా పరివర్జితోఽసి సంసార మాయాం త్యజ మోహనిద్రాం మదాలసా శిక్షయతీహ బాలమ్ ।**

అర్థము : ఓనా బిడ్డా ! నీవు పరిశుద్ధుడవు. బుద్ధుడవు నిరంజనుడవు (నిర్దోషి) సాంసారికమాయను పూర్తిగా త్యజించిన వాడవు కాబట్టి ఈ సంసారమాయను త్యజింజు. లెమ్ము, నిలుచో, మోహ నిద్రను వదలపెట్టు. ఈ విధంగా మదాలస తన బిడ్డకు ఉపదేశిస్తుండెడిది.

ఈ రకమైన శిక్షణ యిచ్చుట ద్వారా- ముగ్గురు రాజకుమారులు రాజ్యపదవీ వ్యామోహమును వదలి వనములకు వెళ్ళారు. ఈ స్థితిని చూచి మహారాజు చింతించి ఈలా అయితే మనవంశమెలా నిలుస్తుంది. అందరిని యోగీశ్వరులను చేస్తావా- అని మదాలసతో అన్నాడు. అప్పుడు ఆమె నాల్గవ పుత్రుడు గర్భమందుండగా తన మానసిక స్థితిని మార్చుకొనుట ద్వారా సర్వగుణసంప న్నుడైన క్షత్రియ పుత్రునికన్నది. ఆమె ఆ బిడ్డకు 'అలర్క' అని పేరు పెట్టినది. అలర్క అంటే 'పిచ్చికుక్క' అని అర్థము. బిడ్డకు తల్లి రాజనీతిశాస్త్రమును బోధించింది. ఆ బిడ్డను ఉయ్యాలలో ఊపుతూ జోలపాట ఈ క్రింది విధంగా పాడుచుండెడిది.

# స్వామి దయానంద సరస్వతి

-డా|| టి.వి. నారాయణ

మహర్షి స్వామి దయానంద సరస్వతుల వారు ప్రకాండ వేద పండితులు. నిరుపమాన రాష్ట్రవాది. ప్రగాఢ నిద్రాణములో నున్న భారతీయ జాతిని జాగరూకులుగా అప్రమత్తులుగా వీర్యవంతులుగా చేసిన ప్రప్రథమ వైతాళికుడు. ప్రాచీన భారతీయ సంస్కృతిని సముద్ధరించి వేదవిహిత విజ్ఞాన భండారమును ప్రపంచమునకు పంచి పెట్టిన మహర్షి. మన రాష్ట్రపితయైన బాపూజీ దయానందుని గూర్చి యీ విధముగా సెలవిచ్చియున్నారు.

"మహర్షి దయానందుడు భారతదేశములోని ఆధునిక ఋషులలో, సంఘసంస్కర్తలలో శ్రేష్ఠులయిన వారిలో ఒకరు. వారి బ్రహ్మచర్యము, వారి భావస్వతంత్ర్యము, వారి వశ్వమానవ ప్రేమ వారి కార్యకుశలత మున్నగు సద్గుణములు వారిని కలిసిన వారందరిని ముగ్ధులుగా చేయుచుండెడివి."

కవీంద్రుడయిన రవీంద్రుడు స్వామి దయానందుని గూర్చి యీ విధముగా వాక్రుచ్చెను.

"సోమరితనం నుండ ప్రాచీన ఐతిహాసిక ప్రగాఢమైన అజ్ఞానము నుండి భారత దేశమునకు ముక్తిని ప్రసాదించి పవిత్రమైన జాగృతిలోకి మేలుకొల్పిన గురువర్యుడైన దయానందునకు కోటి కోటి ప్రణామములు."

స్వామి దయానందుడు వేదములకు విజ్ఞానయుతమైన భాష్యమును వ్రాసి ఆ ప్రాచీన గ్రంథములలో నున్న ఆధ్యాత్మిక తత్త్వమును వేదాంత విద్యను ఆయుర్వేద జ్యోతిశ్శాస్త్రములు మున్నగు సమస్త సత్యవిద్యలకు, విద్యచే నెరుగబడు సర్వ విజ్ఞానమునకు గనులని నిరుక్త శాస్త్ర సహాయమున నిరూపించినాడు.

ఈ మధ్య కాలములో బ్రహ్మతత్వమును మరచి ముక్కోటి దేవతలను పూజించుచున్న హిందువులకు ఏకేశ్వరోపాసనము ప్రబోధించి, ఆధ్యాత్మికముగ వారిని ఉద్ధరించడమే గాకుండా ప్రపంచములోని అన్ని మతములకు వేదములే ఏకేశ్వరోపాసన పాఠమును ప్రప్రథమున బోధించిన దని నిరూపించనాడు. (వారు వ్రాసిన ఉద్గ్రంథమయిన) 'సత్యార్థ ప్రకాశము'లోని ప్రథమ సముల్లాసము యీ విధముగా ప్రారంభమగుచున్నది.

*ఓమ్‌శన్నో మిత్రఃశం వరుణః శన్నో భవత్వర్యమా !*
*శననఇన్ద్రోహస్పతిః, శన్నో వషణరురుక్రమః*
*నమో బ్రహ్మణే, నమస్తేవాయో,*
*త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి,*
*త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మవదిష్యామి, ఋతం వదిష్యామి, సత్యం వదిష్యామి, తన్మామవతు తద్వక్తారమవతు, అవతు మామవతు వక్తారమ్ ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః*

అర్థము :- (ఓమ్) ఓంకార శబ్దము పరమేశ్వరుని సర్వోత్తమ నామము. ఇందలి అ, ఉ, మ్, అను మూడక్షరములు కలిసి ఒక (ఓమ్) సముదాయమైనది. ఈ నామము నుండి పరమేశ్వరుని యనేక నామములు పొడము చున్నవి. ఎట్లనగా అకారము విరాట్, అగ్ని, విశ్వాద నామములకును, ఉకారము హిరణ్యా గర్భ, వాయు, తైజసాది నామముల కును, మకారము ఈశ్వర, ఆదిత్య, ప్రజ్ఞాది నామములకును వాచకములును గ్రాహకములునైయున్నవి, ఇట్లే వేదాది సత్య శాస్త్రములు స్పష్టముగా వ్యాఖ్యానించి యున్నవి. కాన ప్రకరణానుకూల మీ నామములన్నియు పరమేశ్వరునివే.

స్వామి దయానందుడు అనన్య సామాన్యమైన రాష్ట్రవాది, దేశభక్తుడు. స్వాములవారి కార్యక్రమము మన స్వాతంత్ర్యసమరములోని ప్రథమ పాదమని చెప్పుటలో ఎంత మాత్రము అతిశయోక్తి లేదు. వారి ప్రతి వచనములో దేశ భక్తి సంపూర్ణముగా నిండి యుండనది. "స్వదేశ రాజ్యమే శ్రేష్ఠమయినది, ఉత్తమోత్తమమయినది, విదేశీయుల రాజ్యము ఎంత మంచిదయినను, సుఖప్రదమైనది కాజాలదు. మన దేశము అన్ని దేశములలో కంటే శ్రేష్ఠమయినది. భారత వర్షము ఒక అఖండ స్వతంత్ర స్వాధీన నిర్భయ దేశము కావాలని నా ఆకాంక్ష."

"భారతవర్షము విశ్వములో ఒక శక్తి భూమిగా చేతనాభూమిగా పుణ్యభూమిగా మనవలెనని నా కల్పన" ఈ ఉత్తమమైన కాంక్షచే ప్రేరితులై స్వామీ దయానందుల వారు స్వదేశ ప్రేమ, స్వరాజ్య శ్రేయోరాజ్య సందేశమును ప్రసరించుటకై ఆ సేతు హిమాచల పర్యంతము యాత్రలు గావించెను. తత్పరిణామముగనే వారు స్థాపించన ఆర్య సమాజము యొక్క అనుయాయులలో అగ్రగణ్యులయిన దేశ భక్తులుద్భవించనారు, భగతసింగ్, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి విప్లవ కారులయిన భారత పుత్రులు వారి అనుయాయులలోని వారే. ప్రపంచమున కుపకార మొనర్చుట యీ సమాజము యొక్క ముఖ్యోద్దేశము. అనగా శారీరక, ఆధ్యాత్మిక మరియు సామాజిక ఉన్నతిని బడయుట.

అందరితో ప్రేమ పూర్వకముగా, ధర్మానుసారముగా యథా యోగ్యముగా వ్యవహరించవలయును.

ప్రతియొక్కరూ తమ యున్నతి యందే సంతృప్తులు గాక అందరి యున్నతిలో తమ యున్నతిని యెంచవలయును.

మహర్షి స్వామి దయానందుడు "కృణ్వంతో వశ్వమార్యం" అను వేదసూక్తిని జాటి విశ్వములో నున్న మానవుల నందరినీ ఉత్తమ మానవులుగా చేయవలెనని ప్రబోధన చేసినాడు. అఖండ బ్రహ్మచారి, ప్రకాండ వేద విద్వాంసులు, అసమాన రాష్ట్రవాది, అనన్య సామాన్య సంఘ సంస్కర్త, అపూర్వ తర్కవాది, గురుకుల విద్యా ప్రచార వేత్త అయిన మహర్షి స్వామి దయానందుడు పరమ పూజ్యుడు. ప్రాతః స్మరణీయుడు.

మహర్షి స్వామి దయానందుల వారు సంస్కృతములో ప్రకాండ పండితుడు, నాలుగువేదములను, షడ్దర్శనములను ఇతర వేదాంగములను కూలంకషముగా స్వాధ్యాయముచేసి మానవ కళ్యాణమునకై ఐహికా

ముష్మిక సుఖసంతోషములను ప్రసాదించు మానవ ధర్మమును ప్రచారము చేసిన ప్రవక్త.

సత్యాన్వేషణము, ధర్మానువర్తనము, మానవ కళ్యాణము వారి ఉపదేశములలోని మూల సూత్రములు. "విద్వాంసులయిన వారు పక్షపాతము వదిలి సర్వతంత్ర సిద్ధాంతమును అనగా అందరికీ అనుకూలమైన సత్యమును గ్రహించి పరస్పర విరుద్ధములగు వానిని త్యజించి అన్యోన్య ప్రీతితో వర్తిల్లుచు అందరినీ అట్లే వర్తింప జేయుదురేని జగత్తునకు సంపూర్ణహితము ఒనగూడగలదు. విద్వాంసుల యందలి వరోధము చేతనే మూఢులయందును విరోధము పెరిగి నానా విధములగు దుఃఖములు ప్రబలి సుఖమడుగంటుచున్నది. స్వార్థులకు ప్రియమగు ఈ హానియే మనుషుల నందరినీ దుఃఖ సాగరమున ముంచి వేసినది." అని దయానందుల వారు వ్రాసిన సత్యార్థ ప్రకాశమను మహా గ్రంథము యొక్క భూమికలో సెలవిచ్చినాడు.

"సత్యమేవ జయతే నానృతం, సత్యేన పంథా వితతో దేవయానః" అను ఉపనిషత్ సూక్తి యందు వారికి దృఢమైన నమ్మకము కల్గియుండెను.

"సర్వదా సత్యమునకు విజయమును, అసత్యమునకు పరాజయమును కలుగును. సత్యము చేతనే విద్వాంసుల యొక్క మార్గము విస్తారమగుచున్నయది", అని యీ సూక్తి యొక్క అర్థము, "అసత్యమును సర్వదా త్యజించి సత్యమును ఎల్లప్పుడు ఎల్ల వేళల యందు గ్రహించుటయే, మనన శీలుడైన మానవుని యొక్క ధర్మము" అని స్వాముల వారు ఉద్ఘోధించినాడు. మూఢ నమ్మక ములను త్యజించిదేశకాల పరిస్థితుల నర్థము చేసికొని యే వషయమునైనను తర్కముతో పరీక్షించిన తరువాత అది సత్యమనియు, సర్వమానవ హితకారిణి అనియు తేలిన పిమ్మటనే, దానిని గ్రహించవలెనని ఆయన పదే పదే వక్కాణించి నాడు.

ఏకేశ్వరోపాసనము వార సిద్ధాంత ములలో మౌలిక మైనది. సర్వాంతర్యామి, సర్వశక్తిమంతుడు, జ్ఞానస్వరూపుడు, సచ్చిదా నందమయుడు, అయిన పరమేశ్వరుడు నిరాకారుడని ఆ పరబ్రహ్మ మొక్కనినే ఉపాసన చేయవలెనని దయానందుడు ప్రబోధించనాడు. ఆ పరమేశ్వరుని వవిధ మతములవారు వివిధ భాషలలో విభిన్న ములయిన పేర్లతో పిలుచుచున్నారు. అనంతైశ్వర్యము గల వాడు గనుక శ్వరుడని, ఎల్లరికంటే స్వేచ్ఛుడగుటచే వరుణుడని, గొప్ప వారికంటే గొప్ప వాడగుట వలన బృహస్పతి అని, చరాచర జగత్తునందు వ్యాపకుడగుటచే విష్ణువని, సర్వేశ్వరుడని ఆయా పేర్లచే పిలువ బడుచున్నాడు.

మన మహర్షులు ఆధ్యాత్మిక విద్యలో గూఢముగా అనుసంధానము చేసి విజ్ఞాన యుక్తముగా పరమేశ్వరునకు సర్వనామముల ప్రతీకముగా 'ఓమ్' అని పేరును యిచ్చినారు.

***సర్వే వేదా యత్పదమామనన్తి తపాంసి సర్వాణీచ యద్వదన్తి ।***

***యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి, తత్తేపదం సంగ్రహేణ బ్రవీమి ఓమిత్యేతత్ ॥***

తా॥ "అన్ని వేదములు దేటని గురించి ప్రశంసించుచున్నవో అన్ని విధముల తపస్సులు యే పరమాత్మను పొందుటకు వాక్రుచ్చుచున్నవో దేనిని వరించి, ఋషులు, మును, బ్రహ్మచర్య వ్రతము నాచరించు చున్నారో దానిని సంగ్రహముగా "ఓమ్" అని చెప్పుచున్నాము" అని కఠోపనిషత్తులో గురువ ర్యుడయిన యముడు, శిష్యాగ్రేసరుడయిన నచికేతునకు ప్రబోధించినాడు.

స్వామి దయానందుడు వైదిక ధర్మము నుద్ధరించుటకై "ఆర్య సమాజ"మను ఒక సంస్థను స్థాపించనాడు. ఆ సంస్థలో చేరువారు పది ముఖ్యమైన నియమములను పాటించవలయును.

"ప్రపంచమునకు ఉపకార మొనర్చుటయే ఆర్య సమాజము యొక్క ముఖ్యోద్దేశ్యము". అందరి మానవుల యొక్క శారీరిక, ఆధ్యాత్మిక మరియు సామాజిక ఉన్నతిని సాధించుటకై అందరూ ప్రయత్నించవలయును.

ఇది దశనియమములలో ముఖ్యమైన నియమము.

"అందరితో ప్రేమ పూర్వకముగాను, ధర్మానుసారముగను, యథాయోగ్యముగాను వ్యవహరించవలయును".

"ప్రతి ఒక్కరూ తమ ఉన్నతి యందే సంతృప్తులుగాక అందరి ఉన్నతిలో తమ ఉన్నతిని ఎంచవలయును".

భారతజాతి ఆ వీతరాగి ప్రభంజన మూర్తికి, సత్యమూర్తికి, వైదిక ధర్మ ప్రచార కర్తకు, నవయుగ ప్రవక్తకు ఎంతయో ఋణపడియున్నది.

మహర్షి స్వామి దయానందుడు వైదిక ధర్మమును పునరుద్ధరించన ఆచార్య వర్యులలో ప్రముఖ పాత్ర వహించినాడు. చతుర్వేద ములను, షడ్దర్శనములను, వేదాంగములను నిరుక్తమును కూలంకషముగా స్వాధ్యాయము చేసి ఆ గ్రంథములలో నున్న వజ్ఞానములను ఆధ్యాత్మిక విషయ సంపదను భారత దేశమునకే గాక సర్వమానవ కళ్యాణమునకై తన ప్రవచనముల ద్వారా మరయు గ్రంథముల ద్వారా ప్రచారము చేసినాడు.

ఆర్ష గ్రంథములను పునరుద్ధరించడమే గాక వేద ధర్మము యొక్క నిజస్వరూపమును విశదముగా వెల్లడి చేసనాడు. ఏకేశ్వరోపాసన ప్రణవము యొక్క వ్యాఖ్యను విస్తృతముగాను సమగ్రముగాను మరియు సమన్వయ పూర్వకముగాను చేసి భక్తులకు, ముముక్షువు లకు యెనలేని సేవ చేసినాడు.

స్వామి దయానందుడు ధర్మము యొక్క లక్షణమును ఈ విధంగా బోధించనాడు. పక్షపాత రహితము, న్యాయము, సత్య గ్రహణం, సర్వదా అసత్య త్యాగము అను ఆచారమునకే ధర్మమని నామము. విజ్ఞాన యుక్తముగా నడుచుకొనుట, సర్వమానవ కళ్యాణమును కాంక్షించుట మహాత్ములు బోధించన మార్గమును అనుసరించుట, సదాచారులను, సత్పురుషుల ఆచరణమును అనుకరించుట మరియు తన అంతరాత్మ ప్రబోధనము ప్రకారముగా వ్యవహరించుట ఇవియే ధర్మమునకు నాల్గు లక్షణములు.

స్వామి దయానందుల వారు భారతీయ వద్యావధానమును బహుళముగా ప్రచారము లోకి తెచ్చిన వద్యావేత్త. గురుకుల వద్యా విధానమును ప్రవేశపెట్టి మన బాలబాలి కలలో సదాచారము, తల్లిదండ్రులపై,

గురువులపై భక్తి శ్రద్ధలను గాఢముగా పెంపొందింపవలెనని ప్రబోధించనాడు.

"మాతృమాన్, పితృమాన్ ఆచార్యవాన్ పురుషోవేదః" అనునది శతపథ బ్రాహ్మణ వచనము. తల్లి, తండ్రి, ఆచార్యుడు ముప్పు రును ఉత్తమ శిక్షకులైనపుడు, మనుష్యుడు జ్ఞానవంతుడగును. మాతృదేవోభవ పితృదేవో భవ, ఆచార్య దేవోభవ, అను శాస్త్రోక్తులను అతి చరుత ప్రాయములోనే శిశువులకు గురుపవలయును.

మన యువతీయువకులకు బ్రహ్మచర్య వ్రతమును ధరింప చేయవలెననియును. వాని నియమముల పాలనము వారిలో ప్రగాఢముగా నెలకొల్పవలెనని తృతీయ సముల్లాసములో పేర్కొన్నాడు. "సత్యంవద, ధర్మంచర" అను ధర్మ లక్షణములను యువతీయువకులకు గురువర్యులు ఉపదే శింపవలయునని స్వాములవారు ప్రబోధిం చిరి. క్రమశిక్షణ, వినయ విధేయతలు, ఇంద్రియములను జయించుట, మనో విగ్రహము కల్గియుండుట, పెద్దలను గౌరవించుట, జ్ఞానసముపార్జన చేయుట, నిరంతరము సద్గ్రంథముల స్వధ్యాయము చేయుట యెల్ల వేళల యందు సత్యమును గ్రహించుట, అసత్యమును త్యజించుటకును సంసిద్ధులైయుండుట ఈ గుణములను బాలబాలికలలో యువతీయువకులలో అలవరింపచేయమని ఋషీశ్వరుడైన దయానందుడు ఉపదేశించినాడు.

స్వామిజీ భారతమాత దాస్య శృంఖములను త్రుంచుటకై స్వరాజ్య స్థాపన కొరకై పటిష్ఠమైన పునాదులు వేసిన ప్రథ వీరవర్యుడు. సమాజములో ప్రచలితమైన బాల్య వివాహము, వితంతు వివాహ నిరోధకము, అస్పృశ్యత, కులతత్వము అనుదోషములను నిర్మొహమాటముగా ఖండించి సమాజమును సుసంఘటితముగా చేయుటకై సర్వవిధముల ప్రయత్నిము చేసిన సంఘోద్ధారకుడు.

జన్మమునకు ప్రాముఖ్యమునీయక గుణ కర్మ స్వభావములకే ప్రాముఖ్య మయవలెనని దయానందుడు సుస్పష్టముగా వాక్రుచ్చినాడు. శమ దమాది గుణ సంపన్నుడు, వద్వాంసుడు సర్వమానవ కళ్యాణము చేయువాడు పురుషోత్తముడని, బ్రాహ్మణుడని పిలువనగును అని ఆయన సెలవిచ్చినాడు. శిష్టులను రక్షించి దుష్టులను శిక్షించి దేశమును శత్రుదాడి నుంచి రక్షించువాడు క్షత్రియుడని వ్యసాయము చేసి ప్రజలకందరికి అన్నాద సామాగ్రులను వితరణ చేయువాడు వైశ్యుడని, యేప్రతిభలేని వాడు సమాజములోని వారికి సేవచేయువాడు శూద్రుడని దయానందుడు ఉపదేశించనాడు, ఏ వృత్తి చేసినను సమాజు సేవ చేయువారందరు సమ్మాన నీయులేనని విశదపరచినాడు. సమాజములో నున్నవారందరికి వద్య నార్జించుటకు వేదశాస్త్రములు చదువుటకును సమానమైన అధికారము కలదని వేనోళ్ళ ఉద్ఘోషించిన ప్రవక్తలలో ప్రముఖులైనవారు స్వామి దయానందులవారు. ఆధునిక కాలములో స్త్రీలకు విద్యాధికారమునిచ్చన సాంఘిక విప్లవవీరుడు స్వాములవారు. వేద శాస్త్రముల ప్రమాణములను చూపి స్త్రీలకు విద్యాధికారము కలదని వారు నిరూపించినారు. భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధులను నిర్మాణము చేసిన రాజ నీతిజ్ఞులలో అద్వితీయుడు అగ్రగణ్యుడు మహర్షి స్వామి దయానందులవారు. సత్యార్థ ప్రకాశము లోని అష్టమ సముల్లాసములో స్వాములవారు విధముగా లిఖించనారు.

స్వరాజ్య మహాత్మయమును గురించి దయానందుడు ఆనాడు విధముగా చెప్పి భారతీయులను స్వరాజ్యోన్ముఖులుగా చేసినాడు.

"ఎవరెంత చేసినను స్వదేశీ రాజ్యమే సర్వోపరి, ఉత్తమము. ఇక మతమతాంతరముల పట్టుదల లేనటువంటిదియు, తనవారు పరవారు, పక్షపాత రహితమైనదియు, ప్రజలను తల్లిదండ్రులవలె కృపతో, న్యాయముతో చూచునట్టి దయినను విదేశీరాజ్యము సంపూర్ణ సుఖదాయకము కానేరదు"

అఖండ బ్రహ్మచారి, సర్వమానవ హితైషి, అప్రతిమాన దైవభక్తుడు అనన్యసామాన్య సంఘ సంస్కర్త, గురుకుల విద్యావధాన ప్రసారవేత్త అయిన మహర్షి దయానందుల వారు ప్రాతర్వందనీయులు.

## భారతీయ సంస్కృతి - సభ్యత ప్రశ్నోత్తరావళి

-క్షీరసాగరం శ్రీ లక్ష్మి (ఘూస్సీలక్ష్మి)

41. దేనిని 'శిక్ష' అందురు ?

జ. దేని మూలమున మానవులు విద్య మున్నగు శుభ గుణములు పొంది, అవిద్యాది దుర్గుణములను వదలి యెల్లప్పుడు నానందింపగలుగుదురో యదియే శిక్ష యనబడును.

42. విద్య అవిద్య యననేమి ?

జ. పదార్థ స్వరూపమును- లక్షణమును- యధావత్-ఉన్నదున్నట్లు తెలిసికొని, దాని వలన నుపకారమును పొంది, యితరుల కొరకును సర్వ సుఖములు దేని వలన సిద్ధింపజేయగలరో యది 'విద్య' యనబడును. పదార్థముల స్వరూపమును విపరతముగా తెలిసికొని తనకు ఇతరులకు నుపకారము చేయకుండుట 'అవిద్య' యనబడును.

43. విద్యను పొందుటకు, అవిద్యను నశింపజేసికొనుటకును మనుష్యులేమి చేయవలెను ?

జ. వర్ణముల నుచ్చరించుట మొదలు పదార్థ జ్ఞానము సంపాదించువరకు బ్రహ్మచర్యాది కర్మలు చేయవలయును.

44. బ్రహ్మచారి యన నెవరు ?

జ. జితేంద్రియుడై బ్రహ్మ-వేద విద్య, నేర్చుకొనుటకు ఆచార్య కులమున నుండి విద్యను గ్రహించుటకొరకు ప్రయత్నించువాడు బ్రహ్మచారి యనబడును.

45. ఆచార్యుడన నెవరు ?

జ. విద్యార్థులకు మిక్కిలి ప్రేమతో ధర్మయుక్తమగు వ్యవహారముతో బాటు విద్యను నేర్పుటకు తన మనోధనములతో ప్రయత్నించు వాడు ఆచార్యుడనబడును.

46. తమ సంతానమునకు తల్లిదండ్రులు, ఆచార్యుడు నెట్టి శిక్షణ నొసంగవలయును ?

జ. ధార్మికులు, విద్వాంసులనగు తల్లిదండ్రులకు జన్మించి, యట్టి యాచార్యుని వలన శిక్షణ పొందువాని జన్మము ధన్యమగును ఈ ముగ్గురి శిక్షణ వలననే మనుష్యుడుత్తముడగును. తల్లిదండ్రులు తమ సంతానమునకు, ఆచార్యుడు తన సిష్యులకు బాగుగ మాట్లాడుట నేర్పవలసియుందురు. వారికి తగిన మంచి వ్యవహారము, వస్త్రధారణము, మాతా పితరుల యెడ మర్యాదగా వర్తించుట, వారి యెదుట నిష్టము వచ్చినట్లు చరింపకుండుట మున్నగు విషయములు నేర్పుటకు నిత్యము ఉపదేశింప వలసి యుందురు. వయస్సున పెద్ద వారగు కొలది వారికి ఉత్తమోత్తమ విషయములను నేర్పుచుండవలయును. ఇట్లే బాల బాలికలకు ఐదు లేక ఎనిమిది ఏండ్ల వరకు తల్లిదండ్రులు, తదుపరి ఆచార్యుడు శిక్షణ నొసంగవలయును.

# సరళార్థ యోగ దర్శనము

## సమాధి పాదము

-పం. వేంకటేశ్వర శాస్త్రి

**అథ యోగానుశాసనమ్** ॥1॥

ఇపుపడు యగశాస్త్ర మారభింపబడుచున్నది.

**యోగశ్చిత్త వృత్తి నిరోధః** ॥2॥

చిత్తవృత్తులను ఆపుటయే యోగము.

**తదా ద్రష్టుః స్వరూపేఽవస్థానమ్** ॥3॥

చిత్తవృత్తులు నిరోధింపబడినపుడు జీవుడు తన స్వరూపము నందు స్థిరముగ నుండును.

**వృత్తిసారూప్యమితరత్ర** ॥4॥

ఇతర సమయాల్లో చిత్తవృత్తులతో సమానమైన రూపము కలుగును.

**వృత్తయః పఞ్చతయ్యః క్లిష్టాఽక్లిష్టాః** ॥5॥

వృత్తులు ఐదు. వానిలో ప్రతిదానికి క్లిష్టము, అక్లిష్టములను భేదములు గలవు.

**ప్రమాణ విపర్యయ వికల్ప నిద్రా స్మృతయః** ॥6॥

ప్రమాణములు, విపర్యయము వికల్పము, నిద్ర, స్మృతి యని వృత్తులు ఐదు.

**ప్రత్యక్షానుమానాఽగమాః ప్రమాణాని** ॥7॥

ప్రత్యక్షము, అనుమానము ఆగమము అని ప్రమాణములు మూడు విధములు.

**విపర్యయో విథ్యాజ్ఞానమతద్రూప ప్రతిష్ఠమ్** ॥8॥

ఒక వస్తువులో మరియొక వస్తువు యొక్క మిథ్యాజ్ఞానము విపర్యయము.

**శబ్దజ్ఞానానుపాతీ వస్తుశూన్యో వికల్పః** ॥9॥

వస్తువు లేకపోయినను శబ్దజ్ఞానము కలిగినంత మాత్రముననే కలుగు చిత్తవృత్తి వికల్పమనబడును.

**అభావప్రత్యయాలంబనా వృత్తిర్నిద్రా** ॥10॥

అభావమె విషయముగాగల వృత్తి నిద్ర యనబడును.

**అనుభూతవిషయాసంప్రమోషః స్మృతిః** ॥11॥

పూర్వము దెలిసికొనిన విషయములను మరువకుండుటయే స్మృతియనబడును.

**అభ్యాస వైరాగ్యాభ్యాం తన్ని రోధః** ॥12॥

అభ్యాస వైరాగ్యములచే చిత్తవృత్తులు నిరోధింపబడును.

**తత్ర స్థితౌ యత్నోఽభ్యాసః** ॥13॥

చిత్తవృత్తుల నిరోధించుటకు చేయు యత్నము అభ్యాసమనబడును.

**స తు దీర్ఘకాలనైరన్తర్యసత్కార సేవితో దృఢభూమిః** ॥14॥

ఆ యభ్యాసము దీర్ఘకాలము వరకు నిరంతరము శ్రద్ధతో చేయుచుండిన దృఢమగును.

**దృష్టానుశ్రవిక విషయవితృష్ణస్య వశీకారసంజ్ఞా వైరాగ్యమ్** ॥15॥

చూచిన, వినిన విషయములలో నెట్టి తృష్ణయు లేని వ్యక్తి యొక్క వైరాగ్యమే వశీకార వైరాగ్యమనబడును.

**తత్పరం పురుషఖ్యాతేర్గుణవై తృష్ణ్యమ్** ॥16॥

ఆత్మజ్ఞానము కలుగటచే తృష్ణారహితమగుట పర వైరాగ్యము.

**వితర్క విచారానన్దాస్మితానుగమాత్ సంప్రజ్ఞాతః** ॥17॥

వితర్కము, విచారము, ఆనందము, అస్మిత సంబంధము వలన సంప్రజ్ఞాత సమాధి కలుగును.

**విరామప్రత్యయావ్యస పూర్వః సంస్కార శేషోఽన్యః** ॥18॥

పరవైరాగ్యము మరల మరల అభ్యాసము చేయుటవలన మానసక క్రియలన్నియు శాంతమై కేవలము సంస్కారము మాత్రమే మిగిలియుండును. అది అసంప్రజ్ఞాత నిర్బీజసమాధి యనబడును.

**భవప్రత్యయో విదేహ ప్రకృతిలయానామ్** ॥19॥

విదేహులకు ప్రకృతిలయులకు భవప్రత్యయ సమాధి కలుగును.

**శ్రద్ధా వీర్య స్మృతి సమాధి ప్రజ్ఞాపూర్వక ఇతరేషామ్** ॥20॥

విదేహులు, ప్రకృతిలయులకు భిన్నులగు కైవల్యము నభిలషించు యోగులకు శ్రద్ధ, వీర్యము, స్మ ృతి, సమాధి, ప్రజ్ఞ మున్నగు ఉపాయముల ద్వారా అసంప్రజ్ఞాతసమాధి కలుగును.

**తీవ్ర సంవేగానామాసన్నః** ॥21॥

తీవ్ర వైరాగ్యముచే నిరంతరము అభ్యాసము చేయువారికి శీఘ్రముగ సమాధి లభించును.

**మృదు మధ్యాధి మాత్రాత్వాత్తతోఽపి విశేషః** ॥22॥

తీవ్ర సంవేగపు మృదువు, మధ్యమము, అధి మాత్రములచే అతి త్వరగా సమాధి సిద్ధించగలదు.

**ఈశ్వరప్రణిధానాద్వా** ॥23॥

లేదా అనన్యచిత్తముచే భగవద్భక్తి సలుపుట వలన త్వరగా సమాధి లభింపగలదు.

**క్లేశకర్మ విపాకాశయైరపారామృష్టః పురుష విశేష ఈశ్వరః** ॥24॥

క్లేశ కర్మములు, కర్మఫలముల వాసనలతో సంబంధములేని విశిష్ట పురుషుడు ఈశ్వరుడనబడును.

**తత్ర నిరతిశయం సర్వజ్ఞ బీజమ్** ॥25॥

పై సూత్రములో చెప్పబడిన ఈశ్వరునిలో నిత్య సర్వజ్ఞ జ్ఞానబీజము గలదు.

**స పూర్వేషామపి గురుః కాలేనాఽనవచ్ఛేదాత్** ॥26॥

అనాది యగుట వలన ఆ యీశ్వరుడు వేదప్రకాశకులయిన పూర్వ ఋషులకును గురువు.

**తస్య వాచకః ప్రణవః** ॥27॥

ఆ యీశ్వరుని ముఖ్య నామము ప్రణవము-ఓంకారము.

**తజ్జపస్తదర్థ భావనమ్** ॥28॥

ఓంకారమును జపించుచు, దాని అర్థమును చింతనమొనర్ప

వలయును.

**తతః ప్రత్యక్చేతనాధిగమోఽప్యన్తరాయాభావశ్చ** ॥29॥

ఆ ఈశ్వర ప్రణిధానము వలన ఆత్మసాక్షాత్కారము కలిగి విఘ్నములు తొలగిపోవును.

**వ్యాధిస్త్యాన సంశయ ప్రమాదాలస్యాఽవిరతి భ్రాన్తి దర్శనాలబ్ధి భూమిక త్వానవస్థితత్వాని చిత్తవిక్షేపాస్తేఽన్తరాయాః** ॥30॥

వ్యాధి, స్త్యానము (శరీరము బరువుగ నుండుట), సంశయము, ప్రమాదము, ఆలస్యము, అవిరతి (విషయ తృష్ణ), భ్రాంతి, సమాధి లభింపకుండుట, సమాధిలో చిత్తచాంచల్యము మొదలగునవి చిత్తమును చలింపజేయు విఘ్నములు.

**దుఃఖ దౌర్మనస్యాఙ్గమేజయత్వ శ్వాస ప్రశ్వాసా విక్షేప సహభువః** ॥31॥

దుఃఖము, దర్మనస్యము (మానసిక క్షోభ) అంగమేజయత్వము (అంగముల కంపనము) శ్వాసము, ప్రశ్వాసము ననునవి చిత్త విక్షేపములుండగా కలుగు విఘ్నములు.

**తత్ప్రతిషేధార్థమేకతత్త్వాభ్యాసః** ॥32॥

ఆ విఘ్నములను తొలగించుటకు ఒకే ఈశ్వర తత్త్వము నభ్యసింపవలెను.

**మైత్రీ కరుణాముదితోపేక్షాణాం సుఖదుఃఖ పుణ్యాపుణ్య విషయాణాం భావనాతశ్చిత్త ప్రసాదనమ్** ॥33॥

సుఖులయెడ మిత్రభావము, దుఃఖితులపై కరుణ, పుణ్యాత్ముల యెడ సంతోషము పాపులపట్ల ఉపేక్ష కలిగియుండుటవలన చిత్తము ప్రసన్నమగును.

**ప్రచ్ఛర్దన విధారణాభ్యాం వా ప్రాణస్య** ॥34॥

లేదా ఉదరమందలి వాయువును రేచక కుంభకము లొనర్చుట వలన చిత్తము స్థిరమగును.

**విషయవతీ వా ప్రవృత్తిరుత్పన్నా మనసః స్థితినిబంధనీ** ॥35॥

లేక శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాది విషయములు గల చిత్తవృత్తి జనించుటచేత మనస్సునకు నిలుకడ కలిగించునది యగును.

**విశోకా వా జ్యోతిష్మతీ** ॥36॥

లేక శోకరహిత ప్రకాశవంతమగు ప్రవృత్తి జనించ మనస్సునకు త్వ ము కలిగించును.

**వీతరాగ విషయం వా చిత్తస్య** ॥37॥

లేక రాగద్వేషాదులులేని మహాత్ముల దివ్యచరితముల ధ్యానించుటచే మనస్సు స్థిరమగును.

**స్వప్న నిద్రా జ్ఞానాలమ్బనం వా** ॥38॥

లేక స్వప్న సుషుప్త్యావస్థలలో నుండు జ్ఞానము నాధారముగా గొనుటచే మనస్సు స్థిరపడును.

**యథాభిమతధ్యానాద్వా** ॥39॥

ఇష్టమైన విషయమును ధ్యానించుటచేతను మనస్సు స్థిరమగును.

**పరమాణు పరమ మహత్త్వాన్తోఽస్య వశీకారః** ॥40॥

పైన వ్రాయబడిన ఉపాయములచే స్థిరమైన మనస్సు స్థూలాతిస్థూల, సూక్ష్మాతిసూక్ష్మ విషయములలో స్థిరముగ నుండగలదు.

**క్షీణ వృత్తే రభిజాతస్యేవ మణేర్ గ్రహీతృ గ్రహణ గ్రాహ్యేషు తత్స్థ తదంజనతా సమాపత్తిః** ॥41॥

రాజస, తామస వృత్తులను దూరముచేసి నిర్మలమగు మణివలె జ్ఞాత, జ్ఞాన, జ్ఞేయములలో ధ్యానముంచుటచే తన్మయమై తద్రూపమగుట సమాపత్తి యనబడును.

**తత్ర శబ్దార్థ జ్ఞాన వికల్పైః సంకీర్ణా సవితర్కా సమావత్తిః** ॥42॥

ఆ సమాపత్తులలో శబ్దము, అర్థము, జ్ఞానము అను భిన్నపదార్థములు నొకటిగా తోచుట సవితర్క సమాధి యనబడును.

**స్మృతి పరిశుద్ధౌ స్వరూప శూన్యేవార్థ మాత్ర నిర్భాసా నిర్వితర్కా** ॥43॥

స్మృతి శుద్ధమైనపుడు స్వరూపముచే రహితమగు అర్థమును మాత్రమే ప్రకాశింపజేయునది నిర్వితర్క సంప్రజ్ఞాత సమాధి యనబడును.

**ఏత యైవ సవిచారా నిర్విచారా చ సూక్ష్మ విషయా వ్యాఖ్యాతా** ॥44॥

ఈ సవితర్క నిర్వితర్క సమాపత్తుల ద్వారా సూక్ష్మ విషయాలంబన ముగా గల సవిచార, నిర్విచార సమాధులు కూడ వ్యాఖ్యానించబడి నట్లెంచవలెను.

**సూక్ష్మ విషయత్వం చాలిఙ్గ పర్యవసానమ్** ॥45॥

మరియు సూక్ష్మ విషయత్వము ప్రకృతి పర్యంతముండును.

**తా ఏవ సబీజః సమాధిః** ॥46॥

పైన చెప్పబడిన నాలుగు సమాపత్తులే సబీజ సమాధి యనబడుచున్నవి.

**నిర్విచార వైశారద్యేఽధ్యాత్మ ప్రసాదః** ॥47॥

నిర్విచార సమాధియందు ప్రవీణుడైనపుడు బుద్ధిసత్త్వము నిర్మలమగును.

**ఋతం భరా తత్ర ప్రజ్ఞా** ॥48॥

నిర్విచార సమాధియందు ప్రావీణ్యత కలిగినపుడు ఉత్పన్నమగు ప్రజ్ఞయే ఋతంభర (సత్యమును ధారణమొనర్చు) ప్రజ్ఞ యనబడును.

**శ్రుతాను మాన ప్రజ్ఞాభ్యామన్య విషయా విశేషార్థత్వాత్** ॥49॥

విశేష విషయము గలదగుటచే ఋతంభర ప్రజ్ఞ అగమ, అనుమాన ప్రజ్ఞలకంటె భిన్నమైనది.

**తజ్జః సంస్కారోఽన్య సంస్కార ప్రతబంధీ** ॥50॥

ఋతంభర ప్రజ్ఞచే ఉత్పన్నమైన సంస్కారములకు ప్రతిబంధక మగును.

**తస్యాపి నిరోధే సర్వనిరోధాన్ని ర్బీజః సమాధిః** ॥51॥

ఆ ఋతంభర ప్రజ్ఞచే ఉత్పన్నమైన సంస్కారము కూడ నిరోధింప బడుటచే అన్ని సంస్కారములు నిరోధింపబడుటవలన నిర్బీజ సమాధియగును.

Date of Publication 2nd and 17th of every Month, Date of Posting 3rd and 18th of every Month
आर्य जीवन 18-03-2019 Registered-Reg. No. HD/783/2018-20 RNI No. 52990/93

ఆర్య జీవన్
హిందీ - తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
Editor : **Vithal Rao Arya**, M.Sc. LL.B., Sahityaratna
Arya Prathinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-500095
Phone No. : 040-24753827, 66758707, Fax : 040-24557946
Annual Subscription Rs. 250/- సంపాదకులు - **విఠల్ రావు**, మంత్రి సభ

To,

## आर्य जीवन पाक्षिक पत्र का स्वामित्व सम्बन्धी विवरण

फार्म ४ नियम ८

**(प्रेस और रजिस्ट्रेसन एक्ट)**

| | | |
|---|---|---|
| प्रकाशन का स्थान | : | आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना<br>महर्षि दयानन्दमार्ग, सुल्तान बाज़ार, हैदराबाद |
| प्रकाशन का समय | : | प्रति मास ३ एवं १८ तारीख को |
| मुद्रक का नाम | : | आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना<br>घर नं. ४-२-१५.<br>महर्षि दयानन्द मार्ग<br>सुल्तान बाज़ार, हैदराबाद |
| सम्पादक | : | विठ्ठलराव |
| राष्ट्रीयता | : | भारतीय |
| जो व्यक्ति पत्र के स्वामी है | : | आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना |
| भागीदार हिस्सेदार | : | आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना |

मैं विठ्ठलवार सुपुत्र गोविन्द राव इस पत्र के द्वारा घोषणा करता हूँ कि उपर्युक्त विवरण जहाँ तक मेरा ज्ञान हैं वास्तव में सत्य है ।

**विठ्ठल राव, मंत्री**

आर्य प्रतिनिधि सभा, महर्षि दयानन्दमार्ग, सुल्तान बाज़ार, हैदराबाद, आ.प्र.-तेलंगाना

## మూడవ యోగసాధన శిబిరము

స్వస్తిశ్రీ వికారి నామ సంవత్సర చైత్ర కృష్ణ తృతీయ సోమవారము నుండి ఆదివారము వరకు తేది 22-04-2019 నుండి 28-04-2019 వరకు ఏడు దినములు

ఈ శిబిరంలో పాల్గొను సాధకుల సంఖ్య పరిమితము వారికి ఎనిమిది దినములు భోజనము, ఆవాస వసతులు కల్పించబడును. కావున 18 సంవత్సరాలు పైబడిన స్త్రీ పురుషులు వెంటనే 650/- రూపాయల్లు చెల్లించి స్వీకృతి పొందగలరు.

స్వీకృతి పొందిన సాధకులు ఆదివారము అనగా 21-4-2019 నాడు సాయంత్రము 4-00 గంటల వరకు శిబిర స్థలమునకు చేరుకోవలెను.

శిబిర స్థలము : **యస్.పి.ఆర్. స్కూల్**, గ్రా॥ లింగాపూర్, కామారెడ్డి.

సూచన : బస్టాండ్ నుండి 4 కి॥ మీ॥ నిజాంసాగర్ మార్గములో కలదు.

నిర్వాహకులు : వేద ధర్మ ప్రచార సమితి, కామారెడ్డి

| గౌరవ అధ్యక్షులు : | అధ్యక్షులు : | కోశాధికారి : |
|---|---|---|
| **యం.ధర్మవీర్ గారు** | **కంకణాల కిషన్, కామారెడ్డి** | **కొమిరిశెట్టి శంకరయ్య** |
| 9000056018 | 9440033446, 9000733446 | 9392344855 |

...पृ. ८ का शेष

किसी प्रतिनिधि सभा ने उसका सुधार करने के लिए कोई समिति बनाई अथवा और कुछ किया । बिलकुल नहीं । शोक ! वालब्रह्मचारी का प्रयत्न व्यर्थ जा रहा है । उनके सिद्धान्त का नाश हो रहा है और आर्य समाज सङ्गठन के मद में चूर होकर अपने सिद्धान्त के नाश पर स्वयं आनन्द मना रहा है । लक्ष्मीपूजा के रोग ने आर्य पुरुषों के मस्तिष्ख-बल को ऐसा घटा दिया है कि उन्हें अपनी अन्तिम उद्देश्य वैदिक धर्म-प्रचार का ध्यान तक न रहा । स्वार्थ और कीर्ति की इच्छा ने मनुष्य के मस्तक को ऐसा औंधा कर दिया है कि वैदिक धर्म-प्रचारक महर्षि स्वामी दयानन्द सरस्वती के वाक्यों का अपमान आर्य समाज के प्लेटफॉर्म-मञ्च पर किया जाता है और आर्य समाज के सभासद् जातिमद में चूर होकर, जिन पुराणों की अश्लील शिक्षा की दूर करने के लिए स्वामी दयानन्द को इतना परिश्रम करना पड़ा, उसी को पवित्र शिक्षा के नाम से फिर चलाने का प्रयत्न किया जा रहा है । महर्षि के जो सिष्य आर्य सिद्धान्तों के रक्षक समझे जाते थे, अब आर्य सिद्धान्तों के भक्षक बनते जाते हैं ।

पाठकगण ! यद्यपि ट्रैक्ट का विषय अपने शीर्षक से बाहर चला गया है, परन्तु आवश्यक होने के कारण इसका लिखना आवश्यक प्रतीत हुआ ।

आर्य पुरुषो ! अब भी चेतो, अन्यथा बहुत हानि होगी और धर्म का नाश हो जाने पर सङ्गठन से कुछ लाभ न होगा ।

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor :* Vithal Rao Arya ● Email : acharyavithal@gmail.com, Mobile : 09849560691
సంపాదకులు : శ్రీ విఠల్‌రావు మంత్రి సభ, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-95. Ph : 040-24753827, Email : acharyavithal@gmail.com
संपादक : श्री विठ्ठलराव मंत्री सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-[illegible]